# కలలు - కాంక్షలు

సౌజన్యరావు "ఆప్‌కీ ఫర్మాయిష్" వింటున్నాడు. అది ఘంటసాల రికార్డు, కలలేలా! కాంక్షలేలా? కాలము వేయు కసి గాట్లకు నేకదలకుండ పడియుందునూ మరపేనాకా శ్రీయమ్మూ మమతే పీడించనిమ్మూ, కలలేలా?,

ఆపాటలో చాలాసత్యం దాగివున్నది. బాగా చదువుకుని ఉద్యోగం చేసుకుంటువ్న అమ్మాయిని పెళ్లాడదామనుకుంటే, అదికలగానే మిగిలింది. చదువుకున్నది అందితే దానికి మంచి ఉద్యోగం నేనే చూపించాలని షరతు ఉద్యోగం చేస్తున్న దందితే దానికి పెద్దచదువూలేదు సంస్కారమూలేదని తేలింది. అలాటివాటిని తిప్పికొట్టేశాను.

కాంక్ష ప్రబలింది, కాంక్షను జయించలేక ఒకఉపాయం ఆలోచించాను. నేనేచదివించి, ఆచదువుయోగ్యత వల్లజాబ్ దానంతటదే వస్తే అదే ఆజాబ్ చేసుకుంటుంది అని చదివిస్తుం డగా కాంక్షగూడా కలలాగే అయింది ఆ స్త్రీయేమో శ్రద్ధగానే స్టడీ చేస్తున్నది, కాని యాక్సిడెంటు జరిగినట్టు ప్రెగ్నెన్సీ వచ్చింది. చదువాపేసి తల్లి అయి కూచున్నది అస్త్రీకివిచారమే లేదు నేనే విచారసాగరంలో మునిగాను ఇప్పుడిపిల్లదిని తల్లినీ పపోర్ట్‌చేసే బాధ్యత నాభుజస్కంధాలమీదికెక్కింది, పోనీ పడి వుంటుంది వన్నేమి చేయగలదు ఇచ్చినంతే పుచ్చుకోవాలి, నాదిమంచి మనసు గనక విధికృతంకింద పోషింప నిశ్చయిం చాను యెబార్షన్ పేరెత్తగానే అసహ్యించుకుని, పిల్లదిని పెంచే పూచీ నామీదికి నెట్టుతుందనుకోలేదు అంతాకల కాంక్ష పట్టుకుని యిలాచేసింది అనుకున్నా ఆస్త్రీ బలగం గూడా రాబందులల్లే నన్ను బతికుండగానే పీక్కుదినసాగారు తిననీ. ఫ్లెష్ అండ్

బ్లడ్ చాలా వున్నది నాకు, యేనుగంత సత్తువవున్నది, అని
సరిపెట్టుకుంటే, ఆస్త్రీకి అయాచితంగా లభించిన నన్ను చూసి
ఆస్త్రీబంధువే, తనకు పాలనా పోషణా చేయాలనే కాంక్షతో,
విశ్వామిత్రుడిని మేనక వంచించినట్టు వంచించింది సరీగ్గా
మేనకలాగావున్నది కౌగిలినిండుగా వున్నది బ్యూటీయీజ్ రేర్
అనుకుని కాంక్ష ప్రోత్సహించగా, అందుబాటులో కొచ్చిన
బ్యూటీని పరివరాఖ్యుడల్లే నెట్టివేయటం తెలివితక్కువగా తోచి
బంధం పెంచుకున్నా, అదీకలే మేనక తానువేసే జాబ్‌కి
తిలోదకాలిచ్చింది. నేరం నామీదకెక్కించింది, జాబ్‌చేసే
అవసరం లేదన్నానుట నేను. చూశారా కలే విశ్వామిత్రుడు
మంచినిద్రపోయి లేట్‌గా మేల్కొన్నాడు, నన్ను మేనకే
ముందే మేల్కొల్పింది, యెలాగంటే మనీ డిమాండ్‌చేసింది,
చేసేఖర్చుకి ద్దూ పద్దూలేదు. పిల్లడిని ప్రొడ్యూస్‌చేసి నా మే
నయం. ఇచ్చింది తీసుకుని సరిపెట్టుకుంటున్నది.

వాస్తవంలోపడి ఫ్లెష్ అండ్ బ్లడ్‌డొనేట్ చేయరాదు అను
కున్నా కాని యీమాటు నాప్రియమిత్రుడు మొదట డైరెక్టరుగా
పేరుగాంచి, తర్వాత తానే ప్రొడ్యూసరై ఫిల్ముతీసి విడుదల
చేయించాడు నాచేత కాంక్షే అలా ప్రోత్సహించింది. ఆ
చిత్రం కాసులమూటలు తెచ్చిస్తే తలతిరిగి పోయింది. మిత్రుని
ప్రోత్సాహంతో మరోఫిల్ము తీయాలని తీర్మానించాము. స్క్రిప్టు
స్క్రీన్‌ప్లే తయారు చేయించాడు, షేర్లు వేసుకున్నాము ధనార్జ
నకి పార్ట్‌నర్‌ కట్ పున్నాడని మళ్లా కలగన్నా చిత్రమేమో పకాలా
నికి విడుదల చేయగలిగాము. టెక్నికల్‌గా బాగుంది అని
పించుకున్నది. ట్విస్టులున్నాయి. పేర్గాంచిన తారలేవున్నా
రందులో కాని యెందుకనో కాసులు తేలేకపోయింది. డబ్బాలో
కూచునితా నేవచ్చింది: మిత్రుని పిలిస్తే.

మాసొలా కలవటం మంచి బోయినాము నువ్వేమో వబ్లి సిటీకి డబ్బివ్వలేదు, అని జవాబు కొత్తనీరొచ్చి పాతనీటిని గూడా తీసికెళ్లింది. అంతాకలలాగా తోచింది. కలేమిగిలింది.

మితుృడేమో పారనోయియా ఎటాక్ చేయగా మెంటల్ రెక్ అయినాడు ఇద్దరం నష్టపోయామే అని చింత పట్టుకున్నది వాడిని. అంతులేనికల అని సినిమాపేరు. అది మారిస్తే డబ్బు చేస్తుందేమో అంటాడు. హీరోకలలుగనటం మానేసి కర్తవ్యపరాయణుడైనాడని ముగించి మళ్లారిలీజ్ చేయమంటాడు నన్ను, నాగాయం పచ్చిగా వున్నది.

మేనకేమో తనక కల్లకాగా, కసిపెంచుకునిగాట్లు వేసింది. నన్నుగురించి దుష్ప్రచారం చేస్తూ వీధినబడింది నాగాయం వ్రణంలాగా సలపరించటం మొదలెట్టింది దాన్ని నయంచేసుకోవాలని కదలకుండ పడివున్నాను. మరపే నాకాశ్రియమ్మ మనఃతే పీడించనిమ్ము,

ఈకలలు కనటం వల్ల నా ఆత్మీయులకూ చెడ్డవాడినై నాను వారికి నా సపోర్ట్ అందటం లేదు. వారి నాదు కోటం లేదుట దూషిస్తున్నారు.

కలలేలా? కాంక్షలేలా? మొదటే మేల్కనివుండి సంపాదనే ధ్యేయంగా పెట్టుకుంటే కాంక్షతగుల్కనేది కాదేమో నా స్త్రీసంపాదన వరురాలు కానేలేదు అది పరాయివాడికో కనబడివ రోజునగాటుపడుతుంది భరించలేను నన్నేనమ్ముకో వాలనేది కలే, కలలేలా? కాంక్షలేలా?.